అట్రాక్ట్ ఫర్ ఓట్

- జిల్లాలో ఆదర్శ పోలింగ్ కేంద్రాలు
- తక్కువ పోలింగ్ జరిగిన కేంద్రం ఎంపిక
- సెగ్మెంట్‌కొకటి చొప్పున ఏర్పాటు

కలెక్టరేట్, అక్టోబర్ 24: ఓటర్లను ఆకర్షించి ఎన్నికల్లో వందశాతం పోలింగ్ పూర్తి చేసేందుకు ఎన్నికల సంఘం అనేక ప్రయత్నాలు చేస్తున్నది. ఈ క్రమంలో 18 ఏళ్లు నిండిన యువతీయువకులతో ఓటరు నమోదు ప్రక్రియను ఇంకా కొనసాగిస్తూనే ఉంది. చిరునామా మార్పిడి, ఒక ఇంట్లోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా కూడా చర్యలు చేపట్టింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో ఓటు వేసే విధానంపై ఈవీఎం యంత్రాలతో క్షేత్రస్థాయి ప్రచారం కూడా చేస్తున్నది. అలాగే, వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, యువత కోసం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఎనభై ఏళ్లకు పైబడిన వారితో పాటు 70 శాతానికి పైబడి అంగవైకల్యం కలిగి ఉన్న వారి కోసం ఓట్ ఫ్రం హోమ్ అనే నినాదంతో ఇంటి నుంచే ఓటు వేసే విధానానికి శ్రీకారం చుట్టింది. తాజాగా, మరో పద్ధతికి అంకురార్పణ చేస్తూ ప్రకటించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో తక్కువ పోలింగ్ జరిగిన కేంద్రాన్ని గుర్తించి, ఆదర్శ పోలింగ్ కేంద్రంగా ప్రకటించింది. అక్కడ పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తూ, ఆ కేంద్రంలో వందశాతం పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకునేలా ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నది. ఆదర్శ పోలింగ్ కేంద్రం పరిధిలోని బీఎల్‌వోలు ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి వారి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ, ఓటర్లందరినీ చైతన్యపరిచే కార్యక్రమాలు చేపడుతున్నారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఒక్కోటి చొప్పున నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఎన్నికల అధికారులు కసరత్తు చేస్తుండగా, అధికారులు, స్థానిక ప్రతినిధులు, యువత సంయుక్తంగా కృషి చేస్తే, లక్ష్యం చేరుకోవడం సులువేనని ఎన్నికల సిబ్బంది పేర్కొంటున్నారు.

అభ్యర్థులు తస్మాత్ జాగ్రత్త

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచార ఖర్చులు, ఈసీకి లెక్కల అందజేత విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. లేకుంటే, రాబోయే ఎన్నికల్లో తిరిగి పోటీ చేసేందుకు అనర్హులుగా మారే అవకాశముంటుంది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 10-ఏ ప్రకారం ఇప్పటికే ఉమ్మడి జిల్లా పరిధిలోని రామగుండం, కరీంనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఇద్దరు అభ్యర్థులపై ఎన్నికల సంఘం ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని రెండు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు నిబంధనల మేరకు ఖర్చు వివరాలు ఎన్నికల కమిషన్‌కు అందజేయలేదు. వారిపై 2021 జూన్‌లో అనర్హత వేటు వేసింది. దీంతో, ఈ ఎన్నికల్లో వారు పోటీకి అనర్హులుగా మారారు. ఎన్నికల కమిషన్ సూచించిన మేరకే ఎన్నికల్లో ఖర్చు చేయాల్సి ఉండగా, ఆమొత్తానికి కూడా నిర్దేశించిన మేరకు విధిగా లెక్కలు చెప్పాల్సి ఉంటుంది. ఎన్నికలు ముగిసిన 90 రోజుల్లో ఖర్చుల వివరాలు ఆధారాలతో ఎన్నికల సంఘానికి అప్పగించాలి. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఎన్నికల సంఘం నుంచి నోటీసులు అందుకోవాల్సిందే. అయినా, స్పందించకుంటే మూడేళ్ల పాటు పోటీ చేయకుండా వేటు తప్పదు. అభ్యర్థులంతా గమనించి, ఖర్చుల వివరాలు జాగ్రత్తగా నమోదు చేసుకుని, ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, డాక్టర్ బీ గోపి స్పష్టం చేశారు.

బండి.. నోరు అదుపులో పెట్టుకో..

- కేటీఆర్‌ను విమర్శించే అర్హత నీకు లేదు
- ఆరోపణలు పునరావృతమైతే ఊరుకోం
- బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ధ్వజం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

కార్పొరేషన్, అక్టోబర్ 24: 'బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను విమర్శించే అర్హత నీకు లేదు. ఎంతసేపు మతం పేరిట యువతను రెచ్చగొట్టుడే తప్ప అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోవా..?' అని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ధ్వజమెత్తారు. కరీంనగర్‌లోని 37వ డివిజన్‌లో గల మీ కోసం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2006లోనే కేటీఆర్ ఉద్యమంలో పాల్గొన్నాడని, ఆ సమయంలో నువ్వు (బండి సంజయ్) ఎక్కడున్నవో అందరికీ తెలుసునన్నారు. 2009లో కేటీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నీ పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలని సూచించారు. ఉరిసిల్లను సిరుల ఖిల్లాగా మార్చిన ఘనత అమాత్యుడు రామన్నదేనని స్పష్టం చేశారు. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రిగా ఈ తొమ్మిదిన్నర ఏండ్లలోనే ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఎంపీగా నాలుగున్నర ఏండ్లుగా ప్రజలకు అందుబాటులో ఉండని నీకు, పెద్ద నాయకులను విమర్శించే అర్హత లేదన్నారు. ఆరోపణలు పునరావృతమైతే ఊరుకోబోమని హెచ్చరించారు. ఎంపీగా గెలిచి ఏం చేశావో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.? బీజేపీకి అభ్యర్థులు లేకనే ఎంపీలను అసెంబ్లీ బరిలో దింపుతున్నదని విమర్శించారు. గత ఎన్నికల్లో వందకు పైగా సీట్లల్లో బీజేపీకి డిపాజిట్లు రాలేదని, ఇప్పుడు కూడా అదే పరిస్థితి వస్తుందని ఎద్దేవాచేశారు. హిందుత్వం పేరిట యువతను రెచ్చగొట్టి ఇంకా ఎన్నాళ్లు పబ్బం గడుపుకుంటావని నిలదీశారు. ఓటమి ఎరుగని నాయకుడు గంగుల కమలాకర్ అని స్పష్టం చేశారు. తిరుపతి దేవాలయాన్ని, ఇస్కాన్ టెంపుల్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో గురుకుల పాఠశాలలు, విద్యాసంస్థలు, మెడికల్ కళాశాల తెచ్చిన నాయకుడు గంగుల అని కొనియాడారు. ప్రభుత్వ దవాఖానను 500 పడకలుగా మార్చామని, బస్తీ దవాఖానలు ప్రారంభించామని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో గంగుల కమలాకర్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రశాంత్‌రెడ్డి, షౌకత్, చందు, నవాజ్, ఆరె రవిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వొడ్నాల రాజు పాల్గొన్నారు.

← మాట్లాడుతున్న సీపీ సుబ్బారాయుడు

↑ సమావేశానికి హాజరైన పోలీస్ అధికారులు, కేంద్ర బలగాలు

ఎన్నికల నియమావళి పాటించాలి

- సీపీ సుబ్బారాయుడు
- ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారులతో సమావేశం

రాంనగర్, అక్టోబర్ 24: జిల్లా ప్రజలు పోలీసులకు, కేంద్ర బలగాలకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఎన్నికల నియమావళిని పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సీపీ సుబ్బారాయుడు కోరారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించిన కేంద్ర పోలీసు బలగాల ఉన్నతాధికారులతో మంగళవారం ఆయన కమిషనరేట్ కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రీ-పోలింగ్, పోలింగ్ డే, పోస్ట్ పోలింగ్ ఆక్టివిటీస్ గురించి వారికి తెలియజేశారు. కేంద్ర బలగాల సహకారంతో జిల్లాలో ఏరియా డామినేషన్, ఫ్లాగ్ మార్చ్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్న ప్రాంతాల్లో పాయింట్ పెట్రోలింగ్ నిర్వహిస్తామని ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీలలో వీరిని నియమిస్తామని, క్యూఆర్‌టీలుగా విభజించి సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పూట్ పెట్రోలింగ్ కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడిషనల్ డీసీపీ (పరిపాలన) రాజు, సీఏపీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు మురుగవేల్, అనుజ్ కుమార్, సంజయ్ కుమార్, ఏసీపీలు నరేందర్, కరుణాకర్ రావు, ఏసీపీ ప్రతాప్, సీసీఆర్‌బీ ఎన్నికల సెల్ ఏసీపీ విజయ్‌కుమార్, సీఏపీఎఫ్ ఇన్‌స్పెక్టర్ విపిన్ సింగ్, అభయ్ సింగ్, కమిషనరేట్‌లోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడిని కలిసిన మేయర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

సంతోష్‌కుమార్‌కు మొక్కలు అందజేసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున్

కార్పొరేషన్, అక్టోబర్ 24: కరీంనగర్‌లోని నివాసంలో రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్‌ను మంగళవారం మేయర్ యాదగిరి సునీల్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్క అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తపల్లి, అక్టోబర్ 24: కరీంనగర్‌లోని నివాసంలో రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొలిపాక మల్లికార్జున్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్క అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

టీఎన్జీవోస్ నాయకులను కలిసిన పీఆర్టీయూ నాయకులు

టీఎన్జీవోస్ నాయకుడు మారం జగదీశ్వర్‌ను సత్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 24: టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌ను పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ముస్కు తిరుపతి రెడ్డి, నాయకుడు జాలి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న బిల్లులు, డీఏ, పీఆర్సీ ఫిట్‌మెంట్, హెల్త్ కార్డులు వచ్చేలా చూడాలని విన్నవించారు. పీఆర్టీయూ నాయకులు ఆనందం, లక్ష్మీనారాయణ, కుమారస్వామి, మందల శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్, స్వదేశ్ కుమార్, చల్వాజి నాగేశ్వర్, టీఎన్జీవోస్ నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రావు, రమేశ్, రాజనరేందర్ తదితరులున్నారు.

అర్ధనారీశ్వరీ అలంకరణలో దుర్గాభవానీ

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 24: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు అర్ధనారీశ్వరీ అలంకరణలో నంది, సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకుడు పవనకృష్ణ శర్మ ప్రత్యేక హారతులిచ్చి పూజలు చేశారు.

అర్ధనారీశ్వరీ అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Nampelly Ramadevi, W/o: Suman, Age: 33 years, Occ: Household, R/o: 3-13, Bornapally-Huzurabad town and mandal Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Bornapally-Huzurabad Revenue village shivar in survey number 326/1, a vacant plot to an extent of 136.09 square yards, its equivalent to 113.78 square meters within the boundaries is situated Bornapally-Huzurabad village post and mandal Karimnagar dist bounded on:
North: House belongs to Mohammad Nasar vide H.No. 4-7/6
South: Plot belongs to Dasari Sattaiah
East: Municipal Road
West: Plot belongs to Kudikala Shankar
Is situated Bornapally-Huzurabad town and mandal Karimnagar dist
Date: 24-10-2023
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866